# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023
KARIMNAGAR
పేజీలు : 16
PAGES


## స్వరాష్ట్ర ఫలం.. నవశకం

# ధర్మపురి ప్రగతిసిరి

### తొమ్మిదిన్నరేండ్లలో ₹1700 కోట్లకుపైగా నిధులతో అభివృద్ధి

సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి, మంత్రి ఈశ్వర్ కృషితో తిరిగిన దశ
మారిన నియోజకవర్గ రూపురేఖలు

పల్లెపల్లెనా ప్రగతి పరుగులు.. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

₹247.86 కోట్లతో ఎత్తిపోతల పథకాల నిర్మాణం

నృసింహుడి క్షేత్రానికి మహర్దశ

₹141కోట్లతో టెంపుల్ సిటీగా మార్పు

నియోజకవర్గ ప్రజల హర్షం

..మధ్యపేజీలో

ధర్మపురి దశ తిరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రగతి పరవళ్లు తొక్కింది. నాటి సమైక్య రాష్ట్రంలో పూర్తిగా నిరాధారణకు గురై వెనుకబడిన ఈ ప్రాంతం, నేడు స్వరాష్ట్రంలో సిరిపురిగా మారింది. ప్రగతి ప్రదాత కేసీఆర్ సహకారం, మంత్రి ఈశ్వర్ కృషితో గడిచిన తొమ్మిదిన్నరేండ్లలోనే రూపురేఖలన్నీ మార్చుకొని ప్రగతికి చిహ్నంగా నిలుస్తున్నది. ఏకంగా ₹1700కోట్ల నిధులతో ప్రతి మూలన అభివృద్ధి ముద్రలు వేసుకొని సరికొత్తగా కనిపిస్తున్నది. ప్రధానంగా చెరువుల మరమ్మతు, చెక్‌డ్యాంలు, ₹247.86 కోట్లతో ఎత్తిపోతల పథకాల నిర్మాణంతో నీటి లభ్యత పెంచుకొని వ్యవసాయకంగా ఎంతో పురోగతి సాధించింది. ఇంకా నృసింహుడు కొలువైన ధర్మపురి క్షేత్రం ₹141కోట్లతో టెంపుల్‌సిటీగా మారుతుండగా, నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

- జగిత్యాల, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ)



ధర్మపురిలో సీఎం కేసీఆర్ సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి ఈశ్వర్











సిద్ధమవుతున్న వేదిక



## నేడు ధర్మపురికి సీఎం కేసీఆర్

- ప్రజా ఆశీర్వాద సభకు రాక
- లక్ష మంది ప్రజలు వచ్చే అవకాశం
- పూర్తయిన ఏర్పాట్లు
- వాహనాల పార్కింగ్ కోసం స్థలాల కేటాయింపు
- పరిశీలించిన మంత్రి కొప్పుల ఈశ్వర్
- నియోజకవర్గ నలుమూలల నుంచీ తరలిరావాలని పిలుపు

..మధ్యపేజీలో

ప్రగతి రథ సారథి, బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ధర్మపురి ప్రజాశీర్వాద సభకు సర్వం సిద్ధమైంది. గురువారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదికగా సభ నిర్వహించనుండగా, పార్టీ నాయకత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి దాదాపు లక్ష మంది హాజరయ్యే అవకాశం కనిపిస్తుండగా, బుధవారం ఏర్పాట్లను మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

- ధర్మపురి, నవంబర్1

## కాపాడే కేసీఆరా.. సున్నం పెట్టే కాంగ్రెస్సా?

- ఎవరు కావాలో ప్రజలారా మీరే ఆలోచించండి
- కాంగ్రెస్, బీజేపీని నమ్మితే అరిగోసే
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- గంగాధర మండలంలో ఇంటింటా ప్రచారం
- స్వాగతం పలికిన మహిళలు, గ్రామస్తులు

.. 15లో



గంగాధర: మల్లాపూర్ ప్రచార ర్యాలీలో బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్

## మళ్లీ విజయం మనదే

- బీఆర్ఎస్ హయాంలోనే ఎనలేని అభివృద్ధి
- ఈ 30 రోజులు నా కోసం పని చేయండి
- రాబోయే ఐదేండ్లు మీ కోసం మరింత సేవ చేస్తా
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

.. 15లో



ఇల్లంతకుంట : రంగపేటలో మ్యాకోని పల్లిలో వృద్ధురాలికి నమస్కరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి

## ఒక్క తప్పు చేస్తే యాభై ఏళ్లు వెనక్కి

..15, లోపలిపేజీల్లో

- గతంలో తెలంగాణను బలవంతంగా ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్సే
- నెల రోజులు పని చేయండి.. ఐదేళ్లు మీ కోసం సేవ చేస్తా
- వలసల నుంచి ఉపాధినిచ్చే రాష్ట్రంగా మారిన తెలంగాణ
- అన్ని కుల సంఘాలు మద్దతు తెలుపడం జీవితంలో మరిచిపోలేను
- మంత్రి, కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్
- పలు ఆత్మీయ సమ్మేళనాలకు హాజరు



కరీంనగర్: బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌ను గజమాలతో సత్కరిస్తున్న పద్మశాలీ సంఘం ప్రతినిధులు

కాంగ్రెస్‌కు చెందిన నాయకులే గతంలో పచ్చగా ఉన్న తెలంగాణను బలవంతంగా ఆంధ్రాలో విలీనం చేసి ఇక్కడి వనరులను పూర్తిగా దోచుకున్నారని, ఇప్పుడు మళ్లీ వాళ్లే ఓటు కోసం వస్తున్నారని, ఒక్క తప్పు చేసినా రాష్ట్రం 50 ఏళ్లు వెనక్కి పోతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి, కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం కొత్తపల్లి పట్టణంలో అన్ని కుల సంఘాల ప్రతినిధుల, కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూర్‌లో ముదిరాజ్, మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. తర్వాత జిల్లా కేంద్రంలోని పద్మనగర్‌లో నిర్వహించిన జిల్లా ప్లంబర్ అసోసియేషన్, జిల్లా ఫోర్ వీలర్స్ మెకానిక్స్, డెటింగ్ అసోసియేషన్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల మంత్రి ప్రసంగించారు.

- కార్పొరేషన్/ కొత్తపల్లి/ కరీంనగర్‌రూరల్, నవంబర్ 1

## మాయ మాటలకు మోసపోవద్దు

.. 14లో

- ఈటల మొసలి కన్నీరు కారుస్తడు
- బీసీ బంధు చెక్కులు ఆపిండు
- నాకు అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
- డీబీఎం-24 విస్తరించి సాగునీరందిస్తా
- హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి



హుజూరాబాద్ రూరల్: ధర్మరాజుపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి, పక్కన పెద్దిరెడ్డి, గెల్లు శ్రీనివాస్‌యాదవ్